క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

షాద్‌నగర్: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పట్టణంలోని కాలనీలతో పాటు ఫరూఖ్‌నగర్, నాగులపల్లి, రాసుమల్లగూడ, సోలీపూర్ గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో పట్టణ ఏఈ వినోద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఈ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్



అమ్మవార్ల విగ్రహాలను పరిశీలిస్తున్న గ్రామస్తులు

మొయినాబాద్ రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మోర శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లిలో నిర్మిస్తున్న పోచమ్మ, మైసమ్మ, నాగులమ్మ తల్లి ఆలయాల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తీసుకువచ్చిన విగ్రహాలను పరిశీలించారు. ఆలయాల అభివృద్ధికి గ్రామస్తులమంతా కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, యాదగిరి, సత్తిరెడ్డి, రాంచందర్, పరాందామగౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

ప్రిన్సిపాల్ డాక్టర్ కమల

షాద్‌నగర్: విద్యార్థులు చిన్న నాటి నుంచే సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కమల అన్నారు. శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపన దినోత్సవాన్ని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మానవ సేవే మాధవ సేవగా ముందుకు సాగాలన్నారు. సమాజాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ జయ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవిప్రసాద్, డాక్టర్ పి.శాంతి, దేవయ్య, విజయజ్యోతి, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నదీరా బేగం, డాక్టర్ అనురాధ, యాదగిరి, కృష్ణవేణి, అరుణ, సుష్మిత, నాగలింగం, సందీప్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసు పునరుద్ధరించండి

మొయినాబాద్ రూరల్: ఎత్‌మార్‌పల్లికి వచ్చే బస్సు సర్వీసును పునరుద్ధరించాలని మెహదీపట్నం ఆర్టీసీ డిపోమేనజర్‌ను గ్రామస్తులు కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు రిబీటీ పనులు కొనసాగుతున్నాయని బస్సు సర్వీసు నడపడం లేదని దీంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

మొయినాబాద్ రూరల్: ప్రభుత్వ రుణాలు తీసుకున్న మహిళలు స్వయం ఉపాధికి ఉపయోగించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని మండల సమాఖ్య ఏపీఎం నర్సింలు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని శ్రీరామ్‌నగర్ మహిళా సమాఖ్య భవనంలో గ్రామంలోని 40 మహిళా సంఘాల అధ్యక్షురాళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ మల్లేశ్ పాల్గొన్నారు.

వసతుల కల్పనలో నిర్లక్ష్యం

బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి

శంకర్‌పల్లి: పన్నులు వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు వసతుల కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని సంగారెడ్డి–చేవెళ్ల మార్గంలో ఏర్పడిన గుంతల వద్ద పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని రోడ్లన్నీ పాడయ్యాయన్నారు. కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఆర్‌అండ్‌బీ పరిధి అంటూ దాటవేస్తున్నారు తప్ప పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీరేందర్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్, ప్రవీణ్, రుక్మొద్దీన్, లోకేశ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు

- కొందుర్గులో స్టేడియం నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్‌రూరల్: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కొందుర్గులో స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు హెచ్‌ఎండీఏ రూ.10 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో నందిగామ మండలం శ్రీనివాసులగూడలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వలో రూ.90లక్షలతో సీసీ రోడ్లు, ఇన్ముల్‌నర్వ–జేపీ దర్గా వరకు రూ.కోటితో సీసీ రోడ్డు, దర్గాలోని కార్యాలయం కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.50లక్షలు, గుర్రంపల్లి–రావిర్యాల రూ.3.50కోట్లతో వంతెన నిర్మాణం, రేగడి చిల్కమర్రి రోడ్డుకు రూ.71లక్షలు, కేశంపేట–చౌలపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.70.50లక్షలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగుల ధ్రువపత్రాల కోసం షాద్‌నగర్‌లోనే సదరం క్యాంపు నిర్వహించేలా చూశామన్నారు. ఈ సమావేశంలో నాయకులు బాబర్‌ఖాన్, కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజు, రఘు నాయక్, బాల్‌రాజ్‌గౌడ్, నర్సింహ, పురుషోత్తంరెడ్డి, కుమార్‌గౌడ్, ఇబ్రహీం, చంద్రపాల్‌రెడ్డి, దర్శన్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు ఎమ్మెల్యే వేతనం

మహిళల స్వయం ఉపాధి శిక్షణ కోసం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన నెల జీతం రూ.2లక్షలను శుక్రవారం విరాళంగా అందజేశారు. పట్టణానికి చెందిన ఫెమినా మహిళా సేవా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా సయ్యద్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, మగ్గం, బ్యూటీపార్లర్ తదితర రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఈ ఉచిత శిక్షణకు ఎమ్మెల్యే తనవంతు సాయంగా ఒక నెల జీతం అలియా సుల్తానాకు చెక్కురూపంలో అందజేశారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం హర్షనీయమని, ఎమ్మెల్యే అలియా సుల్తానా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు బాబర్‌ఖాన్, ఇబ్రహీం, జంగ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయండి

షాద్‌నగర్‌రూరల్: ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంఈఓ మనోహర్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వారిని ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. 317 జీఓతో ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని.. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకట్‌రాంరెడ్డి, ఎంపీడీఓ బన్సీలాల్, నాయకులు కృష్ణారెడ్డి, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, ముబారక్‌అలీ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యత

కొత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పెంజర్ల జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడాపోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు నిత్య సాధనతో జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అన్నివిధాల సహకారం ఉంటుందని చెప్పారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలో మొక్క నాటి నీరు పోశారు.

ఆర్థికసాయం అందజేత

నందిగామ: సిలిండర్ పరిశ్రమలో కార్మికుడు మోహన్‌నాయక్ ఇటీవల బలన్మరణం చేసుకున్నాడు. ఈ మేరకు శుక్రవారం పరిశ్రమ యాజమాన్యం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేసింది. ఈ చెక్కును షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మృతుడి భార్య రేణుకకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు చంద్రపాల్ రెడ్డి, నర్సింహ, నర్సింహారెడ్డి, బాల్‌రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఒలింపిక్ క్రీడలకు వేదికగా హైదరాబాద్

భవిష్యత్‌లో హైదరాబాద్ ఒలింపిక్ క్రీడల నిర్వాహణకు వేదిక అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మండల కేంద్రాల్లో మైదానాల ఏర్పాటుకు కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే షాద్‌నగర్, కొందుర్గు మండలాల్లో మైదానాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ అరుంధతి, ఎంఈఓ అంగూర్‌నాయక్, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, జగన్, సిద్ధార్థరెడ్డి, దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్, శేఖర్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం రఘుపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

చేవెళ్ల: గ్రామాల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ నిధుల వాటానే ఎక్కువగా ఉంటుందనే విషయం ప్రజలకు వివరించాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్‌లో రూ.5లక్షల ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని ఆ నిధులతోనే పనులు చేపడతున్నారన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలకు ఎంపీ నిధులు తీసుకువచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవుని శర్వలింగం, ఇంద్రసేనారెడ్డి, శివగౌడ్, మల్లేశ్, శ్రీకాంత్, మైసురారెడ్డి తదితరులు ఉన్నారు.

చేవెళ్ల ఎంపీ ప్రత్యేక చొరవతో నిధులు

ఎంపీ కృషితో వచ్చిన కేంద్ర ప్రభుత్వ నిధులను స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య తానే తెచ్చానని చెప్పడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం విమర్శించారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సదర్భంగా కేఎస్ రత్నం మాట్లాడుతూ.. మొయినాబాద్, చేవెళ్ల, శకంర్‌పల్లి మండలాలకు సీఆర్‌ఐఎఫ్ నుంచి మార్చిలో రూ.169 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్. ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, శ్రీకాంత్, డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, మానిక్యరెడ్డి, జైశంకర్, నాగరాజు, సత్యనారాయణ, కృష్ణారెడ్డి, కృష్ణ, అభి తదితరులు ఉన్నారు.

అవార్డులతో మరింత బాధ్యత



చేవెళ్ల: దయానందంను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం



కొత్తూరు: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న శేఖర్‌రెడ్డి

ప్రధానోపాధ్యాయురాలు లీలారాణి

చేవెళ్ల: ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో వారిపై మరింత బాధ్యత పెరుగుతుందని ఆలూరు ప్రధానోపాధ్యాయురాలు లీలారాణి అన్నారు. మండల పరిధిలోని ఆలూరు పాఠశాలలో శుక్రవారం పాఠశాల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాఠశాలకు చెందిన దయానందం(హిందీ)ను ఉపాధ్యాయుల బృందం సన్మానించింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సీఆర్‌పీ శంకర్, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

కొత్తూరు: ఉపాధ్యాయులకు సమాజంలో ప్రత్యేక గౌరవం ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్‌రెడ్డి అన్నారు. సిద్ధాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన రఘుపాల్, శరత్, సునందను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం స్వామి, నాయకులు మల్లేశ్, నరేందర్‌రెడ్డి, నర్సింలు, జనార్దన్, అమృతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం



షాబాద్: చందనవెల్లిలో మాట్లాడుతున్న సురేఖ

షాబాద్: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వెల్స్‌పన్ సంస్థ కృషి చేస్తోందని ఫౌండేషన్ సీఎస్‌ఆర్ హెడ్ కె.సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య అన్నారు. చందనవెల్లి పీసీటీ వారి సహకారంతో శుక్రవారం మండల పరిధిలోని నాగర్‌గూడ, హైతాబాద్, చందనదవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి మహిళలకు, గర్భిణులకు, చిన్న పిల్లల తల్లులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెల్స్‌పన్ ఫ్లోరింగ్ వైస్ ప్రెసిడెంట్, ఐటీ హెడ్ జీవీ సుబ్రహ్మణ్యం గుప్తా, డాక్టర్ ప్రభాకర్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం

చేవెళ్ల: మహిళలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని వెల్స్‌పన్ ఫౌండేషన్ సీఎస్‌ఆర్ ప్రతినిధి కె.సురేఖ అన్నారు. మండల పరిధిలోని కమ్మెట గ్రామంలో శుక్రవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీసీటీ సహకారంతో మహిళలకు, గర్భిణులకు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలకు రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, ఫౌండేషన్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం



షాబాద్: జెడ్పీహెచ్‌ఎస్(బాలుర)లో మొక్క నాటుతున్న ఎంపీడీఓ అపర్ణ, ఉపాధ్యాయులు

షాద్‌నగర్: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని హెచ్‌ఎం రేవతి అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దూసకల్ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆరాధన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

కొందుర్గు: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని జిల్లేడ్ చౌదరిగూడ ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. చౌదరిగూడ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంపీడీఓ బహుమతులు ప్రదానం చేశారు. చౌదరిగూడ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం సునీత, పంచాయతీ కార్యదర్శి ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



షాద్‌నగర్: పాఠశాల ఆవరణలో ..



శంకర్‌పల్లి: మహారాజ్‌పేట్‌లో బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ వెంకయ్య

మహారాజ్‌పేట్‌లో..

శంకర్‌పల్లి: ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీఓ వెంకయ్య అన్నారు. శుక్రవారం 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమంలో భాగంగా మహారాజ్‌పేట్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పారిశుద్ధ్య నిర్వహణ, వ్యాస రచన పోటీలు, మొక్కలు నాటే కార్యక్రమానికి.. ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే రోగాలు దూరం

షాబాద్: జాగ్రత్తలతోనే రోగాలకు దూరంగా ఉండొచ్చని షాబాద్ ఎంపీడీఓ అపర్ణ అన్నారు. శుక్రవారం షాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై అవగాహన కల్పించి విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ, మానవహారం నిర్వహించారు.

స్వచ్ఛత ప్రతిజ్ఞ

కేశంపేట: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో మానవహారం, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిచంద్రకుమార్, ఎంపీఓ కిష్టయ్య, హెచ్‌ఎం విద్యావతి, ఏఈ కిషన్, పంచాయతీ కార్యదర్శి విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..

మొయినాబాద్‌రూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యానికి భద్రత అని ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛత హీ సేవా–2025లో భాగంగా రెడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. పంచాయతీ కార్యదర్శి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ.. మన గ్రామాలను పరిశుభ్రంగా మార్చుకుందామన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్‌రావు, లాలయ్య, ఉపాధ్యాయులు సుధాకర్, రవీందర్, నారాయణ, ముజీబ్, శివకుమార్, దానయ్య, కవిత, శకుంతల పాల్గొన్నారు.

పకృతిని కాపాడితే..

షాబాద్: ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనిలను కాపాడుతుందని తాళ్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్ ఇన్‌చార్జి హెచ్‌ఎం కిరణ్మయి అన్నారు. శుక్రవారం పండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పంచాయతీ కార్యదర్శి అజీమ్‌పాషా, ఉపాధ్యాయులు సంఘమేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి, గ్లోరీ, శోభారాణి, మొగులయ్య, బాలకృష్ణ, శీతాబాయి, లలిత, మంజుల, యూసుఫ్, విద్యార్థులు తదితరులున్నారు.



కొందుర్గు: చౌదరిగూడలో బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంపీడీఓ



మొయినాబాద్‌రూరల్: వ్యాస రచన పోటీల్లో విద్యార్థులు



షాబాద్: తాళ్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో విజేతలకు బహుమతులు

మోదీ పాలనలో ఆరోగ్య భారత్

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్

నందిగామ: సేవ పక్వాడ్‌లో భాగంగా బీజేపీ మండల అధ్యక్షుడు వడ్ల అరవింద్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్ హాజరై కార్యకర్తలతో కలిసి వీరబ్రహేంద్ర స్వామి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ పాలనలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంతో దేశం మొత్తం పూర్తి స్థాయిలో ఆరోగ్యకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహగౌడ్, హేమంత్ నాయక్, చెన్నయ్య, విక్రాంత్ గౌడ్, రాజశేఖర్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

వారం పాటు సేవా కార్యక్రమాలు

షాబాద్: మోదీ జన్మదినం సందర్భంగా వారం పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మాణెయ్య అన్నారు. శుక్రవారం వేణుగోపాలస్వామి ఆలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మహేష్, స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, మాజీ అధ్యక్షుడు కిరణ్, ప్రధాన కార్యదర్శి హరీశ్, నాయకులు సురేశ్, విజయ్‌కుమార్. శ్రీశైలం, రాఘవేందర్, వివేక్, రవి, అరుణ్, కార్యకర్తలు తదితరులున్నారు.

మోదీ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

శంకర్‌పల్లి: ప్రధాని మోదీని స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ముందుకెళ్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ×సేవాపక్షం×కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్మోహన్, వీరేందర్, దేవా ప్రవీణ్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్, వెంకట్‌రాంరెడ్డి, రుక్మోద్దీన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు తప్పనిసరి

వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్‌కుమార్

మొయినాబాద్: వానకాలం సీజన్‌లో సాగుచేసిన పంటల వివరాలను రైతులు నమోదు చేయించుకోలని వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్ కుమార్ సూచించారు. మున్సిపల్ పరిధిలోని అప్పోజీగూడలో శుక్రవారం పంటల నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ పొలాల్లో ఏయే పంటలు సాగుచేశారో ఆ విషయాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలియజేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. తాము గ్రామాలకే వచ్చి వివరాలు సేకరిస్తామని.. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



షాబాద్: బతుకమ్మలతో మహిళలు

❖ బతుకమ్మ సంబురం

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలను శుక్రవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్‌నగర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో, షాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీరొక్కపూలతో బతుకమ్మలు పేర్చి పాఠశాల ఆవరణలోనే పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతోపాటు ఉపాధ్యాయినులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. – మొయినాబాద్/షాబాద్



మొయినాబాద్: అజీజ్‌నగర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో..